www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 12 సెప్టెంబర్ 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత

ప్రజాశక్తి - అంబాజీపేట

వ్యాధులు వ్యాపించకుండా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు అన్నారు. పదిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గంగలకుర్రు పంచాయతీ ప్రాంతాల్లో రోడ్ల పక్క ఉన్న చెత్తను ఇఒపిఆర్‌డి బి.మమత పర్యవేక్షణలో బుధవారం సర్పంచ్, కార్యదర్శి ఎన్.సత్యవేణి లు జెసిబి, ట్రాక్టర్‌ల ద్వారా తరలించారు. మెయిన్ రోడ్డు, రజక నగర్, సిద్ధార్థ నగర్, పెదగరువు, ఎంపిపి స్కూల్, రామాలయం వీధి, మిల్లు వీధి, పరిసరాల్లో చెత్త తొలగించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండవచ్చని ఇఒపిఆర్‌డి అన్నారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శుభ్రం చేయిస్తున్న సర్పంచ్, ఇఒపిఆర్‌డి

వరద గోదావరి

ప్రజాశక్తి-యంత్రాంగం

గోదావరిలో వరద ప్రవాహం ఉధృతమైంది. దీంతో బుధవారం లంక గ్రామాలకు రాకపోకలకు నిలిచిపోయాయి. లోతట్టు గ్రామాలు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికార యంత్రాంగ అప్రమతమై వరద ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సన్నద్ధమైంది.

రాజోలు: వశిష్ఠ గోదావరికి వరద ప్రభావం మళ్లీ పెరిగింది. లంక గ్రామాల్లోకి పూర్తిగా వరద నీరు చేరకపోయినా ఇప్పటికే లంక గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. రాజోలు నున్నవారి బాడవ, మెకన పాలెం ప్రాంతాలు వరద లో చిక్కుకున్నాయి. సఖినేటిపల్లి లంక కాజ్ వే, పూర్తిగా నీట మునగడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగతోంది. వీటితో పాటు ఉభయ గోదావరి జిల్లాల సఖినేటిపల్లి- నరసాపురం రేవు లోకి వరద నీరు పొటెత్తడంతో పంటు ప్రయాణం నిలిపివేశారు. .

వరద ముంపులో అయిదు లంక గ్రామాలు

మామిడికుదురు: 216 ఎ జాతీయ రహదారి పాశర్లపూడి సెంటర్ నుంచి మూడు లంక గ్రామాలకు వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి లో కరకట్ట దిగువన అప్పనపల్లి కాజవే బుధవారం పూర్తిగా వరద నీట మునిగింది. రహదారి జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో పెదపట్నంలంక, అప్పనపల్లి, బి.దొడ్డవరం గ్రామాలకు రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. దసరా నేపథ్యంలో కొబ్బరికాయల కొబ్బరి రవాణా జోరుగా సాగుతున్న ప్రస్తుత తరుణంలో ఎగుమతి అయిన మూడు లారీ కొబ్బరి కాయలురవాణా జల దిగ్బంధంలో చిక్కుకుపోయాయి. అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి సానగట్టం పూర్తిగా వరద నీట మునిగింది. 25 మంది సభ్యులతో కూడిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాన్ని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అప్పనపల్లిలో ఏర్పాటు చేశారు పాశర్లపూడి, పాశర్లపూడిలంక గ్రామాలలో మత్స్యకార ప్రాంతాలు, పెదపట్నం రత్నాపురం, దండోరా కాలనీ, అప్పనపల్లి గడ్డం వారి పేట కాలనీ, బి దొడ్డవరం ఇందిరమ్మ కాలనీలు, జలదిగ్భంధంలో చిక్కుకున్నాయి.

అప్పనపల్లిలో నివాస గృహాలను చుట్టు ముట్టిన వరద నీరు

కోటిపల్లిలో బలహీన ఏటిగట్ల పరిశీలన

రామచంద్రపురం: వరదనీటి ఉధృతి పెరగడంతో అధికారులు అప్రమత్త మయ్యారు. కోటిపల్లి గోదావరి లో వరదనీటిని, బలహీనంగా ఉన్న ఏటి గట్టు ను మండల రెవిన్యూ అధికారి సూర్యారావు, మండల అభివృద్ధి అధికారి ఎన్.శ్రీనివాస్ ఇతర అధికారులు పరిశీలించారు. తహశీల్దార్ సూర్యారావు మాట్లాడుతూ వరదల పట్ల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా ఐలాండ్ గ్రామమైన శేరిలంక గ్రామాన్ని పరిశీలించి అక్కడ ఒక పడవను సిద్ధంగా ఉంచామన్నారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని లంక గ్రామాల్లో వరద ప్రవాహం పెరిగింది. దీంతో కేదార్లంక, నారాయణలంక ,వీధివారిలంక, పల్లపులంక , అద్దంకి వారి లంక గ్రామాల్లో అరటి, తదితర వాణిజ్య పంటలు వరద నీటిలో చిక్కుకున్నాయి. కోరుమిల్లి, తాతపూడి, కపిలేశ్వరపురం, పుష్కర ఘాట్లు వద్ద ఉదతంగా వరద నీరు పెరిగింది లంక గ్రామాల్లో పశువులను మెరక ప్రాంతాలకు తరలించారు. లంక గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. వరద ఉధృతిపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలంట తహశీల్దార్ పి.చిన్నారావు సిబ్బందికి సూచించారు. **ఆత్రేయపురం :** గోదావరి వరద ఉధృతితో అధికార యంత్రాంగం అప్రమత్తమై పిచ్చుకలంక, వాడపల్లి లంక వాసులను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇప్పటికే మండలంలోని 17 గ్రామాల పరివాహక లంకల్లోని పంట పొలాలకు వరద నీరు చేరింది. **అయినవిల్లి :** వరద ఉధృతికి మండలంలోని లంక గ్రామలైన అయినవిల్లి లంక వెదురుబిడుం కాజ్వే పైకి వరద నీరు భారీగా పోటెత్తడంతో అయినవిల్లి లంక, వీరవెల్లిపాలెం, పల్లపులంక, అద్దంకివారిలంక, కె.పెదలంక, సానపల్లిలంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. **ముమ్మిడివరం :** మండలంలోని తానేలంక పంచాయతీ పరిధిలోని వివేకా నంద వారధి, గురజాపులంక సిమెంటు రోడ్డు కూనాలంక నుండి గురజాపులంక వరకు నీట మునిగింది. లంక ఆఫ్ తానేలంక ,కూనాలంక, తానేలంకలోని మత్స్య కార కాలనీ లో వరద నీరు ప్రవేశించింది. అధికారులు స్థానికంగా ఉండి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

నీట మునిగిన రాజోలు చిల్డ్రన్స్ పార్క్

లంక గ్రామాలు అప్రమత్తంగా ఉండాలి

అమలాపురం: భారీ వర్షాల కు కోనసీమ ప్రాంతం వరద ముంపు బారిన పడే అవకాశం ఉందని, పల్లపు ప్రాంత లంక గ్రామ వాసులు రాబోయే 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సూచించారు. బుధవారం ఐ.పోలవరం మండల పరిధిలో మురమళ్ళ ఎదురులంక గుత్తెనదీవి, గోగుల్లంక గ్రామాల్లో పర్యటించి ముంపు ప్రభావిత ప్రాంతాలు, ఫెర్రి పాయింట్లు, పరిశీలించారు. వరద ఉధృతంగా వచ్చిన సమయంలో సహాయక చర్యల్లో భాగంగా తాగునీరు అందించాలని మరి ఎక్కువగా ముంపు వస్తే సహాయ పునరావాస కార్యక్రమాలు కల్పించి బాసటగా నిలవాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు. స్థానిక ప్రభుత్వ యంత్రాంగం ముంపు బాధితులకు అవసరమైన అన్ని సహాయ కార్యక్ర మాలను చేపడుతుందని కలెక్టర్ వారికి భరోసాను ఇచ్చారు. ఈ పర్యటనలో మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు, తాసిల్దార్ సిహెచ్ విజయశ్రీ, ఎంపిడిఒ చైతన్య తదితరులు హాజరయ్యారు.

అధికారులు సిబ్బంది సర్వసన్నద్ధం కావాలి

అఖండ గోదావరి వరదల నేపథ్యంలో లంక ముంపు ప్రభావిత గ్రామాలలో ముంపు బాధితులకు సహాయ పునరావాస చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక అధికారులు స్థానిక రెవెన్యూ సిబ్బంది సచివాలయం సిబ్బంది సర్వసన్నద్ధం కావాలని జిల్లా జెసి టి.నిషాంతి ఆదేశించారు. బుధవారం స్థానిక సఖినేటిపల్లి మండల పరిధిలోని అప్పన రాముని లంక, సఖినేటిపల్లి లంక, సఖినేటిపల్లి గ్రామంలో లాక్ పేట, గీతా మందిర్ టేకి శెట్టిపాలెం ఏటిగట్టు ప్రాంతాన్ని జిల్లా జెసి సందర్శించి వరద సహాయక చర్యల నిమిత్తం చేపట్టిన ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పర్యటనలో వరద సహాయక చర్యల మం డల ప్రత్యేక అధికారి జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ, తహశీల్దార్ సిహెచ్.భాస్కర్, తదిత రులు పాల్గొన్నారు.

కోరుమిల్లిలో పడవలను ఒడ్డుకు చేర్చిన మత్స్యకారులు

అయినవిల్లి లంక వెదురుబిడుం కాజ్వే పై వరద నీరు

ఐ .పోలవరం మండలంలో పర్యటిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్

సఖినేటిపల్లి మండలంలో పర్యటిస్తున్న జెసి టి.నిషాంతి

బాధితులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

బాధితులందర్నీ ఆదుకుంటాం

- ఎకరాకు రూ.10 వేల పరిహారం
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

పజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కిర్లంపూడి

ఏలేరు వరద ముంపు బాధితులందర్నీ ఆదుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఏలేరు వరద ముంపునకు గురైన కిర్లంపూడి మండలం రాజుపాలెంలో ఆయన బుధవారం పర్యటించారు. వరదనీటిలో జెసిబిపై ప్రయాణించి రాజుపాలెం చేరుకున్నారు. బాధిత రైతులు, ప్రజలతో మాట్లాడారు. గణేశుల బాబురావు అనే బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం సచివాలయం వద్ద బాధితులను ఉద్దేశించి మాట్లాడారు. ఏలేరు వరదల వల్ల ఇప్పటి వరకూ 65 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచానా వేశామన్నారు. వరి రైతులకు హెక్టారుకి రూ.25 వేల సాయం అందిస్తామన్నారు. వరదల్లో నష్టపోయిన ఇంటికి, వంట సామాగ్రికి కలిపి రూ.10 వేలు, నూతన వస్త్రాలు కూడా ప్రభుత్వం తరుపున ఇస్తామన్నారు. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో ప్రభుత్వమే కొత్తగా కట్టి ఇస్తుందన్నారు. తోపుడు బండ్లు, ఆటోలకు రూ.10వేల సాయాన్ని ప్రకటించారు. రైతులకు అవసరమైతే ఎరువులను ఉచితంగా ఇస్తామన్నారు. బాధితుల ఇబ్బందులను చూసి నేరుగా ఆదుకోవడానికి ఇక్కడికి వచ్చానన్నారు. ఏలేరు రిజర్వాయర్‌కు ఒకేసారి 40 వేలు క్యూసెక్కుల నీరు రావడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. జగ్గంపేట, పెద్దాపురం, పిఠాపురం, కిర్లంపూడి, గొల్లప్రోలు మండలాలు బాగా దెబ్బతిన్నాయి. డిప్యూటీ సిఎం ఎప్పటికప్పుడు ఇక్కడ పరిస్థితిపై సమీక్షించారన్నారు. అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారన్నారు. వరదలకు విజయవాడ పూర్తిగా దెబ్బతిందన్నారు. 10 రోజులు అక్కడే ఉండి పని చేశానని తెలిపారు. ఏలేరు ఆధునికీకరణ నిధులను గత ప్రభుత్వం వాడకుండా నిర్లక్ష్యం చేసింది. ఫలింగానే నేడు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. అనంతరం జగ్గంపేట ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, కలెక్టర్ షాన్‌మోహన్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

విజయవాడ వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి-యంత్రాంగం

విజయవాడ వరద బాధితులకు బుధవారం ఫౌండేషన్లు, పలువురు నిత్యావసరాలు అందజేశారు. పలువురు విరాళం అందజేశారు.

అమలాపురం రూరల్: మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్ పర్సన్ పుణ్యమంతుల రజని మాట్లాడుతూ దాతలు, ఫౌండేషన్ సభ్యులు ఇచ్చిన విరాళాలతో బాధితులకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, చీరలు అందజేశామన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా, దాతల విరాళాలతో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేశామని, అదేవిధంగా ఇప్పుడు కూడా వరదల వల్ల సర్వం కోల్పోయిన వరద బాధితులకు తమ వంతు సహాయం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మానవతా హృదయంతో ముందుకు వచ్చి విరాళాలు అందించిన ఖతర్ దేశంలో ఉన్న సంఘ సభ్యుల బంధువులకు, ఫౌండేషన్ సభ్యులకు, దాతలకు కతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీర ప్రమీల, తాళ్ల లక్ష్మీ నరసమ్మ, తాళ్ల సుబ్బలక్ష్మి, జంగా తనూజ, ఈతకోట గౌరీ, రవి , విజయవాడ స్థానిక యువకులు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న 'మాతా' ఫౌండేషన్ చైర్‌పర్సన్ రజని

రావులపాలెం: పాస్టర్ ఫైట్ ఫెలోషిప్, కొత్తపేట నియోజకవర్గ జెఎసి పాస్టర్లు విజయవాడ వరద బాధితులకు నిత్యావసర వస్తువులు సరఫరా చేశారు. బుధవారం మండలపరిధి గోపాలపురంలో పాస్టర్స్ ఫైట్ ఫెలోషిప్, నియోజకవర్గ జెఎసి పాస్టర్లు ఆధ్వర్యంలో బియ్యం 250 ప్యాకెట్లు, నూనె, కందిపప్పు, చీరలు, దుప్పట్లు, నిత్యావసర సరుకులు విజయవాడ వరద బాధితులకు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రెవరెండ్ పి.మధు బాబు, రెవరెండ్ ఎస్.సుగంధ రత్నం, జెఎసి నాయకులు రెవరెండ్ పి.అమతరావు, రెవరెండ్ సిహెచ్.రాజేంద్రప్రసాద్, ఎవెన్లీ హెల్పింగ్ హాండ్స్ టీం రమేష్ మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

జెఎసి ఆధ్వర్యంలో సరఫరా చేస్తున్న నిత్యావసరాలు

ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార ప్రాధాన్యతను వివరించారు.

ఆలమూరు: గర్భిణులు, బాలింతలు నిర్దేశించిన పౌష్టికాహారాన్ని స్వీకరించి ఆరోగ్యవంతమైన శిశువులకు జననం ఇవ్వాలని సిడిపిఒ పి.శారద, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ టి.నాగలక్ష్మి, సర్పంచ్ ఏడిద సత్యశ్రీ మెహర్ ప్రసాద్ అన్నారు. పెదపల్ల అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలపై సర్పంచ్ సత్యశ్రీ మెహర్ ప్రసాద్ అధ్యక్షతన బుధవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాబోయే తరాల పటిష్టత కోసం గర్భిణీలకు, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహారాలను వధా చేయకుండా వినియోగించు కోవాలన్నారు. దీంతో ఆరోగ్యవంతమైన శిశు జననంతో బావి భారత పౌరులుగా తీర్చిదిద్దవచ్చని వారు అభిప్రాయపడ్డారు. అనంతరం గర్భిణులకు సీమంతోత్సవం, శిశువులకు అన్నప్రాసన నిర్వహించి, లబ్ధిదారులకు ఉత్తమ పౌష్టికాహారా కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సలాది నాగేశ్వరరావు, గారపాటి త్రిమూర్తులు, గారపాటి శ్రీను, జాస్తి వెంకటేశ్వరరావు మాకిరెడ్డి బాబి, అంగన్‌వాడీలు, తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** మండలపరిధి లక్ష్మీపోలవరం, ఊబలంకలో సూపర్ వైజర్లు హిమశ్రీ, నాగ సత్యవేణి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అధిక పోషకాలు కలిగిన ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరు ధాన్యాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సీమంత వేడుకలు, అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎమ్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, తల్లులు పాల్గొన్నారు.

పెదపల్ల అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతం వేడుకలు

లక్ష్మీపోలవరం అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతం వేడుకలు

కోల్‌కతా ఘటనపై 'వివేకానంద' విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి-రాజోలు

కోల్‌కతా వైద్య కళాశాల్లో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన జరిగి నెల రోజులు కావస్తున్నా దోషిని అరెస్టు చేయకపోవడంపై పలువురు నిరసన తెలిపారు. బుధవారం మలికిపురం మండలం విశ్వేశ్వరరాయపురం లోని వివేకానంద స్కూల్ వద్ద చిత్రకారుడు గీసిన చిత్రపటం వద్ద పాఠశాల సిబ్బంది మౌన నిరసనను వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మలికిపురం మండల కన్వీనర్ పివివివి.వరప్రసాద్ మాట్లాడుతూ కోల్‌కత్తాలో బాధిత జూనియర్ డాక్టర్ కుటుంబానికి న్యాయం జరుగుతుందా అని సందేహం వ్యక్తం చేశారు. ఈ కేసులో దోషి ని ఇంత వరకు ఎందుకు అరెస్టు చేయలేదని వారు ప్రశ్నించారు. విపత్కర పరిస్థితుల్లో బాలికలు ఎదుటి వారిని ఎదుర్కొనే శక్తిగా మారాలని కరాటే, టైక్వాండో, మార్షల్ ఆర్ట్సుల్లో శిక్షణ పొంది ఉండాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం అందుబాటులో కి తెచ్చిన 112 ఇండియా యాప్ ను ప్రతీ మహిళ కలిగి ఉండి అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే నైపుణ్యాలను కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. చిత్రకారుడు సంగీత్ తన చిత్రం ద్వారా మహిళలకు రక్షణ కల్పించాలని, న్యాయం జరిపించాలని, వారిని గౌరవించాలని, ఏ కష్టం రాకుండా కాపాడుకోవాలని డాక్టర్లు అందరూ కన్నీటి పర్యంతమై న్యాయ దేవతను వేడుకుంటున్నట్లుగా చిత్రం ద్వారా కాళ్ళకు కట్టినట్లు గా రూపొందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ. పద్మజ, బి.ఫణి లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నిరుపయోగంగా ఉన్న ఆర్‌ఒ ప్లాంట్ పరిశీలన

ప్రజాశక్తి-అంబాజీపేట

తొండవరం హైస్కూల్ త్రాగునీరు లేక అవస్థలు పడుతున్న కారణంగా బుధవారం ఎంపిడిఒ జివి.సరోవరరావు, ఇఒపిఆర్‌డి బి.మమత సందర్శించారు. నాడు-నేడు పథకం 2020లో మంజూరైన వాటర్ పిల్టర్ గత 8 నెలలు నుంచి పనిచేయడం లేదని ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికారులకు విన్నవించారు. ఈ ప్లాంట్ టెక్నీషియన్ రావలసి ఉందని ప్రస్తుతం విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా నందంపూడి సర్పంచ్ పితాని మంగాదేవి వీరస్వామి కి సూచించామన్నారు. నందంపూడి ట్యాంక్ నుంచి పైపు లైన్ ద్వారా తాగునీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పర్యవేక్షణలో బాగంగా తొండవరం, నందంపూడి గ్రామాల్లో పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొండవరం సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు, ఎంపిటిసి సభ్యుడు వాకపల్లి కాశీ విశ్వనాధ్, పిఎంసి చైర్మన్ పేరాబత్తుల వెంకట సుబ్బారావు, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


తొండవవరం హైస్కూల్లో ఆర్‌ఒ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డిఒ

నేడు 'రామచంద్రపురం' మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని అధ్యక్షతన నిర్వహిస్తారని ఎంపిడిఒ కీర్తి స్పందన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి ఎంపిటిసి సభ్యులు సర్పంచులు, మండల పరిషత్ అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆ ప్రకటనలో ఎంపిడిఒ తెలియజేశారు.

'ఉపాధి' పనుల తనిఖీ సక్రమంగా చేయాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో ఈ నెల 12 నుంచి 20 వరకు నిర్వహించే ఉపాధి పనుల సామాజిక తనిఖీలు సక్రమంగా నిర్వహించాలని సామాజిక తనిఖీ ఎస్‌ఆర్‌పి బి.దాసు కోరారు.ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఒ కెవి.ప్రసాద్ అధ్యక్షతన ఉపాధి పనుల సామాజిక తనిఖీ డి ఆర్ పి లకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, టిఎలు, సిఒ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులు పంచాయతీరాజ్ పనులను పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. సామాజిక తనిఖీల డిఆర్‌పి లకు గ్రామాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు సహకరించాలని కోరారు. గ్రామాల్లో పనులపై సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం మండల స్థాయిలో మండలంలోని ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎఇ,వి. రాధాకృష్ణ,ఉపాధి ఎపిఒ,వి. రాజామణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సామాజిక తనిఖీ ఎస్ఆర్ పి.దాసు

సర్పంచ్ ఆధ్వర్యంలో శానిటేషన్ పనులు

ప్రజాశక్తి-అయినవిల్లి

భారీ వర్షాలు నేపథ్యంలో మండలంలోని విలస గ్రామంలో గ్రామ సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్ ఆధ్వర్యంలో డ్రయినేజీ వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ చల్లించి శానిటేషన్ పనులు ముమ్మరం చేశారు. వ్యాధులు వ్యాపించకుండా ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా గ్రామాలలో శానిటేషన్ పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పి.ఆదిలక్ష్మి వార్డు సభ్యులు, పంచాయతీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


పనులు పర్యవేక్షిస్తున్న సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్

కార్టూ'నిజం'



విద్యార్థిని కావ్యకు అభినందన

ప్రజాశక్తి-అమలాపురం

ది అమలాపురం డిగ్రీ కళాశాల విద్యార్థిని ఇటీవల ఆది కవి నన్నయ యూనివర్సిటీ 5 వ సెమిస్టర్ ఫలితాల్లో యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ బిఎస్‌సి కెమిస్ట్రీ విభాగంలో సాధించిన కుమారి కడలి కావ్య ను బుధవారం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఆ విద్యార్థి సివిల్స్ లాంటి ఉత్తమమైన ఉద్యోగం సంపాదించాలన్నారు. కార్యక్రమంలో మెట్ల రమణబాబు, దున్నాల దుర్గ,కళాశాల ప్రిన్సిపల్ కరాటం సూరిబాబు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌లు గుర్రం నాయుడు, ఎమ్.కిరణ్ కుమార్, ఎమ్.రాంబాబు, సతీష్ పాల్గొన్నారు.

కావ్యను అభినందిస్తున్న అమలాపురం ఎంపి హరీష్

శ్రీశ్రీ కళావేదిక సాహిత్య సేవలు ప్రశంసనీయం

జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి-అమలాపురం

శ్రీ శ్రీ కళావేదిక ద్వారా నిర్వహిస్తున్న సాహిత్య సేవలు ప్రశంసనీయమని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ శ్రీ శ్రీ కళా వేదిక ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జిల్లా కార్యవర్గం కలెక్టర్‌ను కలిసి తెలుగు భాషా దినోత్సవ సంబరాల జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకుని అమలాపురంలో జాతీయ శతాధిగా కవి సమ్మేళనం నందు అయిదు రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొనడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ట్రాన్స్ జెండర్ పై రచించిన తొలి తెలుగు నవల 'అతడు- ఆమె" పుస్తకాన్ని కలెక్టర్ మహేష్‌కుమార్‌కు అందజేశారు. ఎన్నో కార్యక్రమాల్లో ఉదయం నుండి కలెక్టర్ పాల్గొని వరద సంక్షోభ సమయంలో ప్రజలను ఆదుకుంటూ వారు చేస్తున్న సేవలకు ఆయనను శ్రీ శ్రీ కళావేదిక సభ్యులు అభినందించారు. శ్రీ శ్రీ కళావేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ బివివి.సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నల్లా నరసింహమూర్తి, జాతీయ కమిటీ కార్యదర్శి మాకే బాలాజీ సత్యనారాయణలను కలెక్టరు ప్రోత్సహిస్తూ సమాజాన్ని చైతన్యపరచే బాధ్యత కవులపై కలదని ఈ సందర్భంగా అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా గురువారం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఇఇ,ఎం. రవికుమార్ బుధవారం తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ తోపాటు విద్యుత్ లైన్లలలో మరమ్మతులు చేపడుతున్న కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

నేరాలు ఘోరాలు

ఆలమూరులో సీజ్ చేసిన లారీలు

ఇసుక లారీలు, ట్రాక్టర్ల సీజ్

ప్రజాశక్తి - ఆలమూరు, మామిడికుదురు

ఆలమూరు మండలంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని మంగళవారం అర్ధరాత్రి సమయంలో పోలీసులు అదుపుకుని మూడు ఇసుక లారీలు, ఒక జెసిబిని సీజ్ చేశారు. ఎస్ఐ ఎం.అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆలమూరు, జొన్నాడ ఆర్అండ్‌బి రోడ్డు ఎస్.మలుపు వద్ద ఉన్న ఇసుక స్టాక్ యార్డ్ సమీపాన అక్రమ ఇసుక నిల్వలు చేశారన్నారు. వాటిని ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించు చున్నారనే సమాచారం అందించారన్నారు. సంఘటన స్థలానికి చేరుకుని ఇసుక అక్రమ నిల్వల ప్రదేశం వద్ద తనిఖీలు నిర్వహించామన్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న మూడు ఇసుక లారీలను, ఒక జెసిబిని, మొత్తం సుమారు 33 యూనిట్ల ఇసుకను స్వాధీన పరుచుకున్నామన్నారు. అక్రమ ఇసుక నిల్వలు చేసిన తతిసిన్ను, జెసిబి డ్రైవర్ మీద, ముగ్గురు లారీ డ్రైవర్ల మీద, ఆయా వాహనాల యజమానుల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని వెల్లడించారు. అలాగే మామిడికుదురు మండలం కరవాకలో నదీ గర్భం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో మంగళవారం రాత్రి తహశీల్దార్ బి.మత్యుంజయరావు ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ సిబ్బంది రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. వీటిని సీజ్ చేసి అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ వెల్లడించారు.

స్వాధీనం చేసుకున్న బియ్యంతో విజిలెన్స్ అధికారులు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని బుధవారం విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కె.గంగవరం మండలంలోని సత్యవాడ గ్రామం నుంచి గొల్లపాలెం చేపల చెరువులకు రొయ్యల చెరువులకు ఈ బియ్యన్ను తరలిస్తుండగా రాజమహేంద్రవరం విజిలెన్స్ సిఐ సి.నాగ వెంకటరాజు తన సిబ్బందితో బియ్యం వ్యాన్లను అడ్డుకున్నారు. వీటిలో 69 బస్తాలు బియ్యం సుమారు. రూ 1. 39 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఎంఎస్ఒ సుబ్బరాజు ఫిర్యాదు మేరకు ద్రాక్షారం ఎస్ఐ లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జిల్లాలో పలు ప్రాంతాల్లో 11 మోటార్ సైకిళ్లు దొంగలించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ బుధవారం తెలిపారు. ముమ్మిడివరంలో పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ సమ యంలో అనుమానాస్పదంగా తిరుగుతూ పట్టుబడిన ఆలమూరు మండలం జొన్నాడకు చెందిన సుంకర నాగబాబును ముమ్మిడివరం సిఐ ఎం.మోహన్‌కుమార్, ఎస్ఐ డి.జ్వాలాసాగర్ విచారించారు. ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు మోటార్ సైకిళ్లు, అలాగే రామచంద్రాపురం, కాకినాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 11 మోటార్ సైకిళ్లు దొంగలించినట్లు పోలీసులు విచారణలో తేలింది. దీంతో నిందితునిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి మోటార్ సైకిల్ స్వాధీ నం చేసుకుని, కోర్టుకు తరలించామని డిఎస్‌పి తెలిపారు.

గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - దేవరపల్లి

సోమవారం సాయంత్రం దేవరపల్లి మండలం యర్నగూడెం గండిచెరువు బ్రిడ్జి వద్ద పాలేట వాగులో ప్రమాదవశాత్తూ గల్లంతైన శాంతారావు(32) మతదేహం బుధవారం లభ్యమైంది. ఘటనా స్థలానికి కిలోమీటరు దూరంలో పొదల్లో మృతదేహాన్ని గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకున్నారు. మృతదేహం శాంతారావు దిగా గుర్తించారని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఘటనా స్థలాన్ని విఆర్ఒ శంకర్, కృష్ణంపాలెం సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్ పరిశీలించారు.

నకిలీ విలేకరిపై కేసు నమోదు

ప్రజాశక్తి - నల్లజర్ల

16వ నెంబర్ జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాలను ఆపి డబ్బులు డిమాండ్ చేస్తున్న నకిలీ విలేకరిపై నల్లజర్ల పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. సిఐ నక్క శ్రీనివాస్ తెలిపిన వివరాలివి.. కృష్ణాజిల్లా గొల్లపూడి నుంచి పిఠాపురం వరద బాధితులకు నిత్యావసరాలతో వెళ్తున్న ఏడు లారీలను అమలాపురం డివిజన్ చెందిన ఎపి లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ జి.వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో తీసుకెళు న్నారు. ఏలూరు జిల్లా దెందులూరు గ్రామానికి చెందిన గుంపుల విక్టర్ నల్లజర్ల వద్ద ఈ వాహనాలను నిలిపాడు. తాను వన్ ఛానల్ ఎండిని అంటూ పరిచయం చేసుకు న్నాడు. అక్రమంగా తరలి స్తున్న సరుకు నిమిత్తం తనకు డబ్బు చెల్లించాలని లేని పక్షంలో తన చానల్లో వార్త ప్రసారం అవుతుందని బెది రించాడు. దీంతో లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ వెంకట ప్రసాద్ నల్లజర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు.

తప్పని ముంపు తిప్పలు

ప్రజాశక్తి - పిఠాపురం

నీట మునిగిన జగనన్న కాలనీ రోడ్డు

గొల్లప్రోలులోని సూరంపేట, జగనన్న కాలనీలో ముంపు తిప్పలు తప్పడం లేదు. ప్రతి ఏడాది ఈ గ్రామాలు ముంపుకు గురవుతూనే ఉన్నాయి. గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో నాలుగు దశాబ్దాల క్రితం నుండి రైల్వే స్టేషన్ అండర్ బ్రిడ్జి దాటిన తర్వాత సూరంపేట ప్రాంతం ఉంది. సదరు ప్రాంతంలో సుమారు 2000 కుటుంబాల ప్రజలు నివసిస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వీరికి ముంపు బాధలు తప్పడం లేదు. వరద వస్తే సూరంపేటకు దారి మార్గం లేకుండా పోయింది. రైల్వే ట్రాక్ అడ్డంగా ఉండటంతో బ్రిడ్జి ఏర్పాటుకు ఆస్కారం లేకుండా పోయింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఊరికి దూరంగా పంట పొలాల్లో సుమారు 40 ఎకరాల భూమి కొనుగోలు చేసి 2200 మందికి ఇండ్ల పట్టాలు అందజేసి జగనన్న కాలని ఏర్పాటు చేశారు.. అక్కడ అనేకమంది ఇళ్ళు నిర్మించుకుని కుటుంబాలతో పాటు నివసిస్తున్నారు. అయితే ఈ కాలనీకి వెళ్ళే దారి మధ్యలో ఉద్దగడ్డ కాలవ ఉండటంతో వర్షాలు పడిన, ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వచ్చిన కాలవ పొంగి పొర్లుతుంది. దీంతో కాలనీకి రాకపోకలు నిలిచిపోతున్నాయి. వరద నీరు తగ్గే వరకు కాలనీవాసులకు అవస్థలు తప్పవు. ఇరు ప్రాంతాల వారు వరద సమయంలో రాకపోకలు సాగించాలి అంటే పడవ ఎక్కవలసిందే. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా జగనన్న కాలనీ పరిశీలనకు వెళ్ళినప్పుడు పడవ పైనే వెళ్లారు. ముంపు సమయంలో అధికారులు, నాయకులు వచ్చిన, ముంపు బాధితులకు సహాయం చేసేందుకు, ఆహార అందించేందుకు ఎవరు వచ్చిన వారు పడవ ఎక్కి రావలసిందే. జగనన్న కాలని పరిశీలనకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరలోనే జగనన్న కాలనీ దారి మార్గంలో బ్రిడ్జి నిర్మించి ముంపు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ త్వరగా అమలు చేసి ముంపు నుంచి తమను కాపాడాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

సిఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - సామర్లకోట

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఎంఎల్ఏలు, మాజీ ఎంఎల్ఏలు

ముంపు ప్రాంతాల పర్యటనలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు వచ్చిన సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం లభించింది. చంద్రబాబుకు స్వాగతం పలికిన వారిలో కలెక్టర్ ఎస్.షాన్‌మోహన్, ఎస్పీ విక్రాంత్‌పాటిల్, జెసి రాహుల్‌మీనా, ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్ఏలు నిమ్మకాయల చిన రాజప్ప, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ, యనమల దివ్య, పంతం నానాజీ, దాట్ల బుచ్చిరాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎంఎల్ఏ ఎస్‌విఎస్ఎన్.వర్మ, ఏపి క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి తదితరులు పాల్గొన్నారు..

చివరి క్షణంలో రద్దయిన సమీక్షా సమావేశం

స్థానిక టిటిడిసిలో బుధవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో నిర్వహించాల్సిన సమీక్ష సమావేశం చివరి క్షణంలో రద్దయింది. ఏలేరు వరద ప్రాంతాల్లో పర్యటన అనంతరం వరద పరిస్థితిపై అధికారులతో సమీక్షిస్తారని అధికారులు ప్రకటించారు. దీంతో జిల్లాస్థాయి అధికారులంతా బుధవారం సాయంత్రం టిటిడిసికి చేరుకున్నారు.కలెక్టర్, ఏలూరు రేంజ్ డిఐజి, ఎస్‌పి, ఇతర అధికారులంతా సాయంత్రం ఐదు గంటల వరకూ వేచిచూశారు. అప్పటికే ఆయన పర్యటన కాలాతీతం కావడంతో సమావేశాన్ని రద్దు అయింది.

వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

ప్రజాశక్తి - పిఠాపురం

గత రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కంచె అంజిబాబు డిమాండ్ చేశారు. బుధవారం గొల్లప్రోలు పరిసర ప్రాంతాల్లో వరదలో మునిగిపోయిన ముంపు ప్రాంతాల్లో ఎఐఎఫ్‌టియు నేతలు పర్యటించారు. పునరావస కేంద్రాల్లో ఉన్న బాధితులతోపాటు, ముంపు ప్రాంతాల్లో పంటలను కోల్పోయిన రైతులను కలుసుకుని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం మొత్తం జలమయంగా మారిందని, కనీసం చూసి పట్టించుకునే నాధుడు లేడని ఆరోపించారు. స్థానిక ఎస్‌సి పేట, సూరంపేట, గాంధీనగర్, మార్కండేయపురం, జగనన్న కాలనీ వాసుల బాధలు దారుణంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్రమణలపై దృష్టి పెట్టి ముంపు నుంచి ప్రజలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్‌టియు జిల్లా నాయకుడు డి.నారాయణమూర్తి, నాయకులు గుడాల చార్లెస్, కేశవరపు వీరన్న, బల్ల సోమరాజు, రాజు, శివ, గణేష్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

వరద ఉధృతిని పరిశీలిస్తున్న ఎంఎల్ఏ శ్రీనివాస్ అశోక్

లోతట్టు ప్రాంతాల్లో ఎంఎల్ఏ పర్యటన

ప్రజాశక్తి - యానాం

గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో స్థానిక ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం పర్యటించారు. ధవళేశ్వరం వద్ద వరద ఉధృతి పెరిగి యానాం లోతట్టు ప్రాంతాలను ముంచెత్తుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఎంఎల్ఏ శ్రీనివాస్ అశోక్ అధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ముందుగా మోటార్లు ఏర్పాటు చేయాలని, ఇసుక బస్తాలను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యుడి ఇఇ చంద్రశేఖర్, ఎఇ కాళ్ళ నాగరాజు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - యానాం

డెమో ద్వారా వివరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలో స్థానిక నేతాజీ సుభాష్ బోస్ ఐటిఐ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు యానాం అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు. బుధవారం జరిగిన ఈ అవగాహన సదస్సులో అగ్నిమాపక శాఖ అధికారి కొన కృష్ణారావు అగ్ని ప్రమాదాలను ఏ విధంగా అదుపు చేయాలి? అగ్నిమాపక యంత్రాన్ని ఏ విధంగా ఉపయోగించాలి? వాటి రకాల గురించి వివరించారు. అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న బాధితులను ఏ విధంగా రక్షించాలో డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుందర్, ఫైర్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ గాలి జానకిరామయ్య, చీకట్ల రాజశేఖర్, ఐటిఐ సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య భారతియార్‌కి నివాళి

ప్రజాశక్తి - యానాం

మహాకవి సుబ్రహ్మణ్య భారతియార్ వర్ధంతిని బుధవారం సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ బీచ్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎస్‌పి రాజశేఖరన్, కొల్లు ప్రసాద్ పాల్గొన్నారు.

సుప్రీం తీర్పును ఉపసంహరించుకోవాలి

కలెక్టర్ వారి కార్యాలయం ఎదుట మాల మహానాడు జెఎసి నిరసన

ప్రజాశక్తి-అమలాపురం

నిరసన తెలుపుతున్న మాల మహానాడు జెఎసి నాయకులు

ఆగస్టు 1వ తేదీన సుప్రీం కోర్ట్ ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పుని పున: పరిశీలన చేయాలని మాల మహానాడు జెఎసి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం ఎదుట బుధవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జెఎసి నాయకులు కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు ఉండ్రు బాబ్జి, జల్లి శ్రీను, రొయ్యల పరశురాముడు, నాతి శ్రీనివాసరావు, జగడం సత్యనారాయణ, ఉబ్బన శ్రీనివాసరావు, గూటం సాయి,గల్లా రాజేంద్ర, బొంతు రమణ, డేవిడ్ రాజు, గెద్దాడ బుద్ధరాజు తదితరులు పాల్గొన్నారు.

దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

ఎస్‌సి, ఎస్‌టి కులాల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని తక్షణం తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిఎస్‌పి జాతీయ అధ్యక్షురాలు మాయావతి, భీమ్ సేన పార్టీ పార్లమెంటు సభ్యులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్ చిరాగ్ పాస్వాన్ జాతీయ స్థాయి పిలుపు ఇచ్చారు. ఈ పిలుపులో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత ఐక్యవేదిక వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అమలాపురం గడియార స్తంభం సెంటర్లో బుధవారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక చైర్మన్ డి.బి.లోక్ కన్వీనర్ జంగా బాబురావు, కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, బిఎస్‌పి నియోజకవర్గ ఇన్చార్జ్ పొలమూరి మోహన్ బాబు, ఆల్డా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్, ములపర్తి సత్యనారాయణ, నెల్లి లక్ష్మీపతి, దేవరపల్లి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం

ముమ్మిడివరం: ఎస్‌సి వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునసమీక్షించాలని మండల మాల మహానాడు జెఎసి డిమాండ్ చేసింది. సుప్రీమ్ కోర్టు రాజ్యాంగ విరుద్ధంగా ఎస్‌సి, ఎస్‌టి వర్గీకరణను నిరసిస్తూ బుధవారం మండల మాల మహానాడు జెఎసి ఆధ్వర్యంలో స్థానిక బుద్ధ పార్కు ఆవరణ లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ఎంవి.సుబ్బలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దేవరపల్లి ఏడుకొండలు, కాశి జగపతిరావు, మెండి కష్ణ బాబు, కాశి ముని కుమారి, మోకా రామారావు, కాట్రు అప్పారావు, దాసరి వెంకటరమణ, జనిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధికి విరాళం

ప్రజాశక్తి - సామర్లకోట

ఓం శాంతి ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు రూ.75000, ఖమ్మం జిల్లా వరద బాధితులకు రూ.50 వేలను సీఎం చంద్రబాబు నాయుడుకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ బికె.రజనీ, బికె.లక్ష్మీ మాట్లాడుతూ వరద బాధితులకు వివిధ శాఖల నుంచి సేకరించిన నిధులను వరద బాధితుల సహాయార్థం అందించినట్లు చెప్పారు.

స్వామి వివేకానందునికి ఘన నివాళి

ప్రజాశక్తి-రామచంద్రపురం

వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న పిల్లి మురళీమోహన్

ప్రపంచానికి భారతదేశ ఉనికిని మొట్టమొదటిగా చాటి చెప్పిన మహోన్నతుడు స్వామి వివేకానంద అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లి మురళీమోహన్ అన్నారు. పట్టణంలోని పార్కులో గల వివేకానంద విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 1893 సెప్టెంబర్ 11న చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన కార్యక్రమంలో వివేకానంద ప్రపంచ సదస్సులో పాల్గొని భారతీయుల తరపున ప్రసంగించడమే కాక అక్కడ వారందరినీ సోదర సోదరీమణులంటూ సంబోధించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారన్నారు. నేడు పరాయి భాషలో పిలుచుకునే తెలుగువారు అక్క, అన్న, చెల్లి అంటూ స్వచ్ఛమైన తెలుగును ఉపయోగించి సోదర భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వికాస్ కాలేజీ విద్యార్థులు, కడలి రాంపండు, హరిబాబు, కొండబాబు, శేష కుమార్, ప్రసాద్, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒకు వినతిపత్రం అందజేస్తున్న స్టాఫ్ నర్సులు

జిఒ 115 రద్దు చేయాలి

జిల్లా కాంట్రాక్ట్ నర్సుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ నర్సులకు అన్యాయం చేసే జిఒ నెం.115 ను తక్షణమే రద్దు చేసి, కాంట్రాక్ట్ నర్సులందరిని రెగ్యులరైజ్ చేయాలని జిల్లా కాంట్రాక్ట్ నర్సుల సంఘం డిమాండ్ చేసింది. కూటమి ప్రభుత్వం ఇటీవల జారీ చేసి,అమలు చేస్తున్న జి ఓ నంబర్.115 ను తక్షణమే ఉపసం హరించుకోవాలని సంఘం అధ్య క్షులు యు.అచ్యుత వల్లి డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ బుధవారం కాంట్రాక్ట్ నర్సులు డిఎం హెచ్ఒ కార్యాల యాన్ని ముట్టడించి ప్రభు త్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వక పోవడంతో గత 20 ఏళ్లుగా కాంట్రాక్ట్ నర్సులుగా పని చేస్తున్నమన్నారు.ఇటీవల ప్రభుత్వం ఎఎన్ఎం లకు జిఎన్ఎంలుగా ఇంటెన్సిఫైడ్ (నైపుణ్య శిక్షణ) పేరుతో 18 నెలలు శిక్షణ ఇచ్చి వారిని జిఎన్ఎం స్టాఫ్ నర్సు లుగా నియమించడం చట్ట విరుద్ధం అన్నారు. నేడు ప్రభుత్వం స్టాఫ్ నర్సు లకు అన్యాయం చేసే పోకడలను అవలంబించడం దుర్మార్గపు చర్య అని అన్నా రు. తక్షణమే ఈ జిఒ ను ఉప సంహ రించుకొని పక్షంలో ఆందోళ నలను చేస్తామన్నారు. అనంతరం డిఎం హెచ్ఒ దుర్గారావు దొర కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.నాగలక్ష్మి, ఎన్.విజయ, జి.గౌతమి, జి.దుర్గమ్మ, పి.ధన లక్ష్మీ ఎం రమావతి, టి.రుత్తమ్మ, వై.మని కుమారి, పి.ప్రమిలా తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు సురుచి రూ.20 లక్షల విరాళం

ప్రజాశక్తి- కడియం

విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి మండపేట మండలం తాపేశ్వరం సురుచి ఫుడ్స్ సంస్థ రూ.20 లక్షల విరాళం అందించింది. 'కృష్ణకు గోదావరి సాయం' పేరుతో సురుచి ఫుడ్స్ ఒకరోజు అమ్మకాల ద్వారా వచ్చిన రూ.20లక్షలను వరద బాధితుల సహాయార్థం సమకూర్చారు. ఈ సందర్భంగా సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు మంగళవారం విజయవాడలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి చెక్కును అందించారు. వరద బాధితులకు భారీ విరాళం అందించిన మల్లిబాబును పవన్ కల్యాణ్ అభినందించారు. గోదావరి ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించాలన్న మల్లిబాబు వినూత్న ఆలోచనను ప్రశంసించారు. ఈ సందర్భంగా మల్లిబాబు మాట్లాడుతూ సురుచి ఫుడ్స్ బ్రాంచిల్లో కొనుగోళ్లు జరిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురుచి ఫుడ్స్ పీఆర్వో ఉప్పలపాటి రామ భద్రరాజు (వర్మ) పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

<u>ఆర్.ఓ.సి. నెం.301/2024-ఎ1</u> <u>ది.07-09-2024</u>

టెండరు కమ్ వేలం నోటీసు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో గల ఈ దిగువ తెలిపిన మార్కెట్లకు 2024-25 సంవత్సరమునకు స్వాధీనము చేసిన నాటి నుండి 31-03-2025 వరకు ఆశీలు వసూలు చేసుకొనే గుత్తహక్కు నిమిత్తం ది.20-09-2024వ తేది మధ్యాహ్నం గం.1:00 సీలు వేసిన టెండర్లు స్వీకరించబడును. సదరు టెండరు నగరపాలక సంస్థచే ప్రకటించబడిన గజిట్ నోటిఫికేషన్ నెం.08/2023 లోని రేట్లు మరియు షరతులకు లోబడి దాఖలు చేయవలసియున్నది. టెండర్లు తెరువకుండగానే టెండరుదారుల సమక్షమున అదే రోజు సాయంత్రం గం.4:00 లకు కమీషనరు వారు కాని వారిచే అనుమతి పొందిన అధికారి కాని వేలము నిర్వహించబడును. తదుపరి హాజరైన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. గుత్తదారుడు వేయు టెండరు / పాట మొత్తమునకు ఛార్జీలు అదనము మరియు వాటి మొత్తముపై 18% జి.ఎస్.టి. అదనము

వ. నెం.	మార్కెట్టు పేరు	ధరావత్తు రూ.	బ్యాంకు గ్యారంటీ రెండు సంవత్సరములకు (రూ.)
1	జాంపేట మార్కెట్టు	2,00,000	1,00,000
2	జలపుష్ప భవనము (హోల్‌సేల్ చేపల మార్కెట్టు)	25,000	13,000
3	క్వారీ మార్కెట్టు	25,000	13,000
4	ఎం.ఎ. మార్కెట్టు	50,000	25,000

ఆసక్తి గలవారు ది.19-09-2024వ తేది సాయంత్రం గం.4:00 ల లోపు నగరపాలక సంస్థ ట్రజరీలో రూ.200/- లు చెల్లించిన రశీదు, ధరావత్తు సొమ్ము (కమిషనరు, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం వారి పేరున) డిమాండ్ డ్రాఫ్ట్ మరియు నిర్దేశించిన సొమ్ముకు బ్యాంకు గ్యారంటీ సమర్పించి టెండరు షెడ్యూల్ పొందవచ్చును. ఏ కారణము తెలుపకయే టెండర్లు గాని, వేలము గాని వాయిదా వేయుటకు లేదా రద్దుపరచుటకు నగరపాలక సంస్థ, కమిషనరు వారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరముల కొరకు కార్యాలయము పనిచేయు వేళలలో రెవెన్యూ ఆఫీసరు-1 గారిని సంప్రదించవచ్చును.

<u>**షరతులు:**</u>

1) వేలము నందు పాల్గొనదలచిన వారు తమ ఫొటో మరియు సంతకముతో కూడిన గుర్తింపు కార్డు అందచేసి వేలం నందు పాల్గొనవలెను. ఇతరులకు ఆథరైజేషన్ ఇచ్చుట అనివార్యమైనప్పుడు అట్టి ఆథరైజేషను నోటరీ అఫిడవిట్ ద్వారా (ఫొటో, పూర్తి చిరునామాతో సహా) సమర్పించవలెను. లేనిచో, పాటదారులు మాత్రమే వేలములో పాల్గొనవలెను. ఇతరులు ఎవ్వరికీ అనుమతి లేదు.
2) టెండరు దాఖలు చేసిన వారు మాత్రమే వేలమునకు అనుమతించబడును.
3) వేలం ఖాయపరిచిన తదుపరి గుత్తదారుడు 3 పోస్టుడేటెడ్ చెక్కులు సమర్పించవలెను.
4) వేలం ఖాయపరిచిన 7 రోజులలో గుత్తదారుడు తమ స్వంత ఖర్చులతో లీజుకాలమునకు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొనవలెను, లేనిచో గుత్తేదారుని ధరావత్తు జమచేసుకొని లీజు రద్దు చేయబడును.
5) పై షరతులకు లోబడి బ్యాంకు గ్యారంటీ, లీజుకాలము రిజిస్ట్రేషన్ మరియు అడ్వాన్సు సమర్పించిన తరువాత మాత్రమే ఆశీలు వసూలు చేసుకొనుటకు అనుమతించబడును.
6) పాట మరియు చార్జీల మొత్తమునకు జి.ఎస్.టి. 18% అదనము (కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనల ప్రకారము).
7) గతములో పాడుకొని కోర్టు కేసులు ఉన్నవారు మరియు నగరపాలక సంస్థకు ఏ విధమైన బకాయిలు ఉన్నవారు పాటలో పాల్గొనుటకు అనర్హులు.

సం/- **కేతన్ గార్గ్, ఐ.ఎ.ఎస్.,**
కమిషనరు
నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పడిపోయాయి

ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం గ్రామానికి చెందిన బూర్లు పవన్ కుమార్ తండ్రి రమణ అనే నాకు చెందిన 10వ తరగతి, డిప్లమో, ఇంజనీరింగ్ పాస్ సర్టిఫికెట్లతో పాటు ఇంజనీరింగ్ టిసి ది.09-09-2024 వతేదీన జెరాక్సుల నిమిత్తం మా ఇంటి నుండి బాలాజీ చౌక్ సెంటర్ కు మోటార్ సైకిల్ పై తీసుకెళుతుండగా పడిపోయినవి. ఆచూకీ తెలిసినవారు దిగువ చిరునామాకు తెలియజేయగలరు.

బూర్లు పవన్ కుమార్
తండ్రి రమణ,డోర్.నెం.14-136
ఏలేశ్వరం, కాకినాడ జిల్లా
సెల్:7397250136

ప్రకటన

కీ॥శే॥లు **భూపతిరాజు సావిత్రి** (లేటు)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం రాజుపాలెం ఎన్. కొత్తపల్లి గ్రామ కాపరస్తులు **భూపతిరాజు సావిత్రి** w/o సుబ్బరాజు(లేటు) గారి కుమారుడు భూపతిరాజు రామకృష్ణంరాజు గారు వ్రాయించి ఇచ్చిన ప్రకటన. నా తల్లి **భూపతిరాజు సావిత్రి** గారు రాజుపాలెం ఎన్.కొత్తపల్లి గ్రామంలో మా ఇంటి వద్ద **17.3.2021** సం.రం.లో మరణించారు.వీరి మరణం నమోదు కాలేదు.ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు..భూపతిరాజు రామకృష్ణంరాజు,
S/o సుబ్బరాజు,డోర్ నెం.1-90/1 రాజుపాలెం,
ఎన్. కొత్తపల్లి గ్రామం, ఉప్పలగుప్తం మండలం,
సెల్ నెం.96662 32213.

ప్రకటన

నా క్లయింట్ నందెపు పెదపుల్లేశ్వరరావు తండ్రి : కృష్ణమూర్తి వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించిన యాజమాన్య బదిలీలు ద.నెం. నెం. 3205/2023, 1469/2021, 351/2014, 364/2013, 852/2012, 180/1965 గా రిజిస్ట్రేషన్లు జరిగి వున్నాయి. సదరు దస్తావేజులో ద.నెం. 364/2013, 7-3-2013న బస్సు ప్రయాణంలో పోయినది. **షెడ్యూలు ఆస్తి వివరాలు :** డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, కొత్తపేట ఎస్.ఆర్.జి. గంటి పెదపూడి గ్రామం, ఆర్.ఎస్. 46/3, ఫ్లాట్ నెం. 35, చ.గ. 146.52, ఆస్తి హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం. 41-డి మాచియ్య, దక్షిణం : రోడ్డు, పడమర : రోడ్డు, ఉత్తరం : ఆర్.వెంకటేశ్వరరావు, ఎ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు నందు లోను (రుణం) పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఏడు (7) దినములలోపుగా ఈ నా/మా సంతకందారుని అడ్రస్‌కి లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత ఏ విధమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గాని ఏ విధమైన స్థిరపరచ జాలవని యావన్మందికి తెలియ జేస్తున్నాను.

కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్.టి.ఆర్. బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు,
విజయవాడ. ఫోన్ : 95818 73334

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు , రాజమహేంద్రవరం

I.A.No.619/2022 I.P.11/2020

Between:
Chintapalli Rajasekhar ...**Petitioner**
And
Mekala Jesudasu and others..**Respondents**
<u>R12</u> Ulluri Prasad, S/o.KrishnaMurthy,aged 49 years.R/o.PlotNo. 95, 28th ward KotasattammaTemple, Y.S.Rcolony, Nidadavolum,W.G.Ditstrict.
<u>R19</u> Cherukuri Srinivas, S/o.Venkata Rao, Hindu, aged 54years,Apple Hospital, Near Railway Station, Tanuku, W.G.District.
...12,19,Respondents

పై నంబరు పిటీషన్‌లో 12,19, రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిపర్యాయములు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **30-09-2024** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషను లో మీ ఆక్షేపణలకు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.భరణికుమార్
కె.గనిరాజు
రాజమండ్రి అడ్వకేట్లు
11-09-2024 రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం

O.S.No. 380/2023

Between:
UCO Bank, rep by its Branch Manager, Rajamahendravaram Branch, Rajamahendravaram. ...**Plaintiff**
And
1. Geddam Munikantha, W/o. Rama Mohan Rao, Hindu, aged 47years, R/o.D.No.1-155/2, Geddam Vari Veedhi, Inugantivaripeta, Seethanagaram Mandal, E.G.Dist.
2. Garapati Ganga Bhavani, W/o.Srinivasu, Hindu, Aged years, D.No.1-155, Inugantivaripeta, Seethanagaram Mandal, E.G.Dist., **1, 2,Defendants**

పై నంబరు దావాలో 1,2, ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. **13-09-2024** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.వి.కె.రమేష్
రాజమండ్రి అడ్వకేటు
10-09-2024 రాజమండ్రి

మహారాజశ్రీ కాకినాడ రెండవ అదనపు సివిల్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No. 3/2024, in O.S. No. 271/2018

Between
కొవ్వూరి సత్తిరెడ్డి ... పిటీషనరు / డిక్రీహోల్డరు
S/o.అమ్మిరెడ్డి, డోర్‌నెం. 3-2-13, బలభద్రపురం, బిక్కవోలు మండలం
మరియు
అనుసూరి శ్రీనివాస్ మరియు ఇతరులు ... జడ్జిమెంట్ డెటార్స్
టు
2nd JDR అనుసూరి శ్యామలాదేవి
D/o. నాగేశ్వరరావు, డోర్‌నెం.69-6-136/ఎ, రమణయ్యపేట, పాతగైగోలుపాడు, కాకినాడ రూరల్

పై నెంబరు అమలు గ్రంథములో 2వ JDR అయిన మీకు పై నెంబరు E.P.లో శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **4-10-2024** తేది నాటికి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు **ఉదయం గం. 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు శ్రీ కోర్టువారికి తెలియపరచుకోగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

డా॥ మేడపాటి ధర్మారెడ్డి Ph.D in Law,
కాకినాడ అడ్వకేట్,డోర్‌నెం. 64-2-2, ప్రతాప్‌నగర్,
10-9-2024 కాకినాడ, సెల్: 8099505050